**GUEST LECTURE ON**

**"HR & INDUSTRY EXPECTATIONS & COMMUNICATION SKILLS"**

**Organized by: Department of MBA**

**10th January, 2020**

**Mr. Raja Gopal Bankupalli is the cluster HR Manager in L & T Company, Vijayawada. He spokes on HR needs and Industry expectations and also on communication skills for I MBA and II MBA students, he discussed different types communication skills. He also spoke about industries and how to develop interview skills. He gave valuable suggestions to our students. He mainly focus on differentiate institutions and industry expectations, what are the industry expectations from the students point of view**

**He suggest the students how to improve the communication skills, dressing style, attitude and behaviour.**



# NEWSPAPER CLIPPINGS

## పారిశ్రామిక అవసరాలు గుర్తించాలి



మాట్లాడుతున్న రాజగోపాల్

వన్‌టౌన్: విద్యార్థులు పారిశ్రామిక అవసరాలను గుర్తించి తదనుగుణంగా తమ అర్హతలను పెంపొందించుకోవాలని ఎల్ అండ్ టీ క్లస్టర్ హెచ్‌ఆర్ మేనేజర్ బీ.రాజగోపాల్ అన్నారు. కేబీఎన్ కళాశాల మేనేజమెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో హ్యూమన్ రిసోర్సస్ అండ్ ఇండస్ట్రీ ఎక్స్‌పెక్టేషన్స్ అంశంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మార్కెట్ అవసరాలను, పారిశ్రామిక అవసరాలను ఎప్పటికపుడు తెలుసుకోవాలన్నారు. తద్వారా వారికి అవసరమైన అర్హతలు, విజ్ఞానాన్ని పెంచుకునే అవకాశముంటుందన్నారు. భావవ్యక్తీకరణ, ఆవావాద దృక్పధం వంటి అంశాలను పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. సమాజ అవసరాలను తెలుసుకోవటం ద్వారా తదనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఈ సదస్సులను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ పీఎల్ రమేష్, పీజీ డైరెక్టర్ ఎస్.వెంకటేష్, విభాగాధిపతి మజరున్నీసా పాల్గొన్నారు.

సాక్షి Sun, 12 January 2020
https://epaper.sakshi.com/c/47937574

ఈనాడు epaper.eenadu.net

## సమాజ అవసరాలు గుర్తించాలి

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** విద్యార్థులు సమాజ అవసరాలను గుర్తించి తదనుగుణంగా తమ అర్హతలను పెంచుకోవాలని ఎల్ అండ్ టీ క్లస్టర్ హెచ్‌ఆర్ మేనేజర్ బి. రాజగోపాల్ అన్నారు. కేబీఎన్ కళాశాల మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో 'హ్యూమన్ రిసోర్స్ అండ్ ఇండస్ట్రీ ఎక్స్‌పెట్టేషన్' అనే అంశంపై సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మార్కెట్ అవసరాలను, పారిశ్రామిక అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని అన్నారు. వారికి అవసరమైన అర్హతలను, విజ్ఞానాన్ని కలిగి ఉన్న విద్యార్థులకు వెంటనే ఉపాధి లభించేందుకు అవకాశం ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ నారాయణరావు, అకడమిక్ డైరెక్టర్ పీఎల్. రమేష్, పీజీ డైరెక్టర్ వెంకటేష్, మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగాధిపతి మజరున్నీసా, తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న రాజగోపాల్, హాజరైన విద్యార్థులు


**స్వీట్‌మ్యాజిక్ 1టౌన్‌లో సంక్రాంతి సంబరాలు**

ఈ సంక్రాంతి సందర్భంగా స్వీట్‌మ్యాజిక్ 1 టౌన్‌లో నేతి అరిసెలు, బూరెలు, కజ్జికాయలు, చెక్కలు, గవ్వలు ప్రత్యేకంగా అందిస్తున్నారు. సంక్రాంతి స్పెషల్ బఫెట్ లంచ్‌లో వెల్‌కమ్ డ్రింక్, సలాడ్స్ (2 రకాలు), కార్న్ సూప్, గోంగూర మటన్, చిట్టిగారెలు చికెన్ కర్రీ, అపోలో ఫిష్, వెజ్ మంచూరియా, క్రిస్పి కార్న్, చికెన్ పకోడ, చికెన్ బిర్యాని, మామిడికాయ పులిహోర, పుదీన రైస్, వెజ్ కడాయ్, దప్పళం, ముద్దపప్పు, క్యాలీఫ్లవర్ ఆవకాయ పచ్చడి, మామిడికాయ పచ్చడి, నిమ్మకాయ పచ్చడి, సాంబార్, తోటకూర 65, పచ్చిపులుసు, నాన్, సున్నుండలు, చెక్కరపొంగలి, కేసరి, బొబ్బట్లు, కేక్స్, ఐస్ క్రీమ్, ప్లెయిన్ రైస్, నెయ్యి మొత్తం 32 రకాల పదార్థాలతో కేవలం 499 రూపాయలకే అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. Advt




Date : 12/01/2020 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, VIJAYAWADA WEST ) PageNo : Page 02